# సమాచారం

వ్యవస్థాపక సంపాదకులు : **గంధం సీతారామాంజనేయులు**

సంపాదకులు : **గంధం నాగ సుబ్రహ్మణ్యం** (1987-2004)

Phones : Rajahmundry : 2476991, 98489 97335, 85000 06991 (Editorial), 85007 55958, 2475958(Advt), Kakinada : 98484 84192

సంపుటి : 63 సంచిక : 98 | రాజమహేంద్రి 28-8-2018 మంగళవారం | పేజీలు : 4 రూ. : 2-00


# క్రీడలతో విద్యార్థుల ఆరోగ్యంపై పీడీలు దృష్టి పెట్టాలి




కాకినాడ, ఆగస్టు 27 : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం అలూమ్ని ఆడిటోరియం నందు అనుబంధ కళాశాలల 11వ ఫిజికల్ డైరెక్టర్ల జనరల్ బాడీ సమావేశాన్ని స్పోర్ట్స్ కౌన్సిల్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం విచ్చేయగా గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు హాజరయ్యారు. యూనివర్శిటీ గేమ్స్ మరియు స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ప్రొ.జి.అబ్బయ్య సభకు అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ముందుగా ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ సెక్రటరీ డా.జిపి.రాజు ఇంటర్ కాలేజీయేట్ టోర్నమెంట్స్ నివేదికను స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్‌కుమార్ ఇంటర్ యూనివర్శిటీ నివేదికను సభకు సమర్పించారు. ఈ నేపథ్యంలో రెక్టార్ ప్రొ.కె.పూర్ణానందం మాట్లాడుతూ ఆరోగ్యమే మహా భాగ్యమని, విద్యార్థులకు క్రీడల ద్వారా ఆరోగ్యం పెంపొందేలా ఫిజికల్ డైరెక్టర్‌లు చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు ఆర్యోగం, క్రీడలపై ఆసక్తి కలిగించే బాధ్యత పూర్తిగా వ్యాయామ అధ్యాపకులదేనని, ఉత్తమ క్రీడాకారులను వెలుగులోకి తీసుకువచ్చేలా శిక్షణ ఇవ్వాలని కోరారు. రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించుటకు క్రెడిట్ పాయింట్స్ ఇచ్చేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్య ప్రణాళికను రూపొందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ ఒక్కరు క్రీడలలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. అలాగే ఫిజికల్ డైరెక్టర్‌లు యోగాపై దృష్టి సారించి విద్యార్థులకు యోగా, మెడిటేషన్‌లపై శిక్షణనివ్వాలని కోరారు. జెఎన్‌టియుకె క్రీడా ప్రాంగణంలో అన్ని ఆధునిక సౌకర్యాలు కల్పించి క్రీడాకారులు అన్ని విధాలా రాణించేలా సహకారం అందిస్తున్నామన్నారు. అనంతరం 2017-18 విద్యా సంవత్సరంలో ఛండీఘర్‌లోని పంజాబ్ యూనివర్శిటీలో నిర్వహించిన ఆలిండియా ఇంటర్ యూనివర్శిటీ రోలర్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో యూనివర్శిటీ తరపున పాల్గొని విజేతగా నిలిచి రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించిన ఎం.ఎస్.వి.తేజస్వీను, అదే పోటీల్లో బంగారు పతకం సాధించిన ఆర్.అరుణ్‌కుమార్ తల్లిను శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రం, మెమెంటోతో పాటు నగదు బహుమతిని అతిథుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం డైరెక్టర్‌లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్‌లు, అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్‌లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.